


# సీతారాముల కల్యాణం చూతము రారండి

శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే, సహస్ర నామతత్తుల్యం రామనామ వరాననే.. జగదభిరాముడు శ్రీరాముడు.. లోక రక్షకుడు.. అయిన శ్రీ రాముల వారి శ్రీరామ నవమి వేడుకలు జరుపుకోవటానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా భక్తులు, ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాభయ్యాయి. రామయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని నవమి వేడుకలు అట్టహాసంగా జరిపేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. మామిడి తోరణాలు, కొబ్బరి ఆకులతో చలువ పందిళ్లు సిద్ధం చేశారు.



# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 27 మార్చి 2026 | ■ 10 పేజీలు


■ టైగర్ జోన్‌లో ఆదివాసుల కష్టాలను అసెంబ్లీలో ఎకరువు పెట్టిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్

■ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలను అడ్డుకొంటున్న అటవీ అధికారులు ■ అడవి బిడ్డలు ఐటిడిఏ ఎదుట ధర్నాలు చేస్తున్నారు

■ అటవీ అధికారుల తీరుతో ఆగమౌతున్న ఆదివాసుల బతుకులు ■ కుంటుపడుతున్న అభివృద్ధి

■ ఆదివాసి గ్రామాల్లో డ్రోన్‌ల ద్వారా సర్వే చేయడమేంటి అధ్యక్షా..!

■ డ్రోన్ తిరుగుతుంటే తడుకల బాత్ రూమ్ లో ఆదివాసి మహిళలు స్నానం చేసేందుకు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం

■ సమస్యలు పరిష్కరించాలని వేడుకోలు

# అనేక గ్రామాలు.. అనేక ఇబ్బందులు..!

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

టైగర్ జోన్ పరిధిలోని గ్రామాల్లో ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యల పై ఖానాపూర్ శాసనసభ్యుడు వెడ్మ భోజ్జు పటేల్ గురువారం శాసనసభలో గళమేత్తా రు. అనేక గ్రామాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. తన నియోజకవర్గం మూడు జిల్లాల్లో విస్తరించి ఉందని, టైగర్ జోన్ వల్ల అటవీ అధికారుల అత్యుత్సహం ఆదివాసుల బతుకులను చిన్నా భిన్నం చేస్తున్నాయని అభివృద్ధి కుంటుపడి జీవన ప్రమాణలు సన్నగిల్లి పోతున్నాయని అన్నారు. ప్రభుత్వం ఆదివాసులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే వాటి నిర్మాణాలను అటవీ అధికారులు అడ్డుకొంటున్నారన్నారు. అటవీ అధికారుల తీరును నిరసిస్తూ తమ ఇండ్ల నిర్మాణలకు అను మతి ఇవ్వాలని కోరుతూ కొలాం గిరిజనులు ఐటిడిఎ ఎదుట ధర్నాలు చేస్తున్న విషయం తాను జిల్లా ఇంచార్జి మంత్రి, అటవీ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఆదివాసీ గ్రామాల సమస్య పరిష్కారానికి ప్రత్యేక సర్వే నిర్వహించాలని కోరారు. కుమ్మరి కుంట, దేవునిగూడ గ్రామాల్లో రెవిన్యూ, ఫారెస్ట్ జా యింట్ సర్వే తక్షణమే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వాయి పేట్, అల్లంపెల్లి ప్రాంతాలో రోడ్ల నిర్మాణానికి అటవీ శాఖ అడ్డుకొంటుందన్నారు. ఆదివాసీ గ్రామాల్లో అటవీ అధికారులు డ్రోన్ లతో సర్వే చేయ డంతో మహిళలు ఇబ్బంది పడుతున్నారని ఆదివాసుల ఇండ్లల్లో స్నానపు గదులు ఉండవని తడకలతో బాత్ రూ మ్ ఏర్పాటు చేసుకొని ఆకాశం కింద స్నానం చేస్తారని డ్రోన్లు తిరుగు తుండడం వల్ల వారేలా స్నానం చేస్తారని ఆవేదన వ్యక్తం చేసారు. తాను మల్యాల, దొంగపల్లి గ్రామాలను సదర్శించినప్పుడు డ్రోన్ విషయం తన దృష్టికి వచ్చిందని సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.





## జిల్లాలో ఇంధన కొరత లేదు

పుకార్లను నమ్మవద్దు

నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్





## రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## ఉచిత వృత్తి నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలి





## ఏసీబీకి చిక్కిన మామడ ఎస్సై

■ లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత

బాధితుడిచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేయకుండా లంచం తీసుకున్న ఎస్సైను ఆదిలాబాద్ యూనిట్ ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.



డిజిటల్ ఓటుతో చరిత్ర సృష్టించిన

# స్లేట్ ఎక్సలెన్స్ సిబిఎస్‌సి పాఠశాల విద్యార్థులు

**జన్నారం, మార్చి 26 (ప్రభాత సమాచారం)** జన్నారం నుంచి జాతీయం వరకు అన్నట్టుగా జన్నారం స్లేట్ ఎక్సలెన్స్ పాఠశాలలో విజయవంతంగా 'డిజిటల్ మోక్' ఎలక్షన్స్. నిర్వహించారు 9వ తరగతి విద్యార్థి రాగుల అవినాష్ రూపొందించిన సాఫ్ట్‌వేర్‌తో ఓటింగ్ ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు నేటి ఆధునిక యుగంలో సాంకేతికతను అందిపుచ్చుకుంటే సాధ్యంకానిది లేదని జన్నారంలోని స్లేట్ ఎక్స్లెన్స్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు నిరూపించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన 'డిజిటల్ మోక్ ఎలక్షన్స్' ప్రజాస్వామ్యానికి అద్దంపట్టాయి. 'వికసిత భారత్' లక్ష్యంతో, విద్యార్థుల్లో ఓటు హక్కుపై చైతన్యం కల్పించేందుకు నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమం అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రజాస్వామ్యానికి సాంకేతికత తోడుగా ఈ ఎన్నికలు నిలిచాయి ప్రత్యేకత ఏమిటంటే, దీనికి వాడిన వ్యవస్థను 9వ తరగతి చదువుతున్న రాగుల అవినాష్ అనే విద్యార్థి స్వయంగా రూపొందించాడు. నిజమైన ఎన్నికలను తలపించేలా ప్రతి విద్యార్థికి ఒక యూనిక్ ఓటర్ ఐడి మరియు పాస్వర్డ్ కేటాయించారు. వీటిని నమోదు చేసిన తర్వాతే డిజిటల్ పద్ధతిలో ఓటు వేసే సౌకర్యం కల్పించారు. దీనివల్ల ఎన్నికల పారదర్శకత మరియు గోప్యత గురించి విద్యార్థులకు ప్రాక్టికల్‌గా అవగాహన కలిగింది. పాఠశాలను విస్డం. కరేజ్. హార్మోని ఇంటిగ్రిటీ అనే నాలుగు హౌస్‌లుగా విభజించి, హౌస్ కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ లు సాంస్కృతిక స్పోర్ట్స్ మినిస్టర్ లను విద్యార్థులు తమ ఓటుహక్కుతో ఎన్నుకున్నారు. నాయకత్వ లక్షణాలే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం వికసిత్ భారత్ గా మారాలంటే సాంతికత మరియు ప్రజాస్వామ్య విలువలు రెండు ఒకే వేదిక పైకి రావాలని మా విద్యార్థులు ఈ రెండింటిని అద్భుతంగా ప్రదర్శించారని వారిని అభినందించారు. పుస్తకాల్లోని పాఠాలను క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా నేర్పడమే తమ ఉద్దేశమని తెలిపారు. ప్రిన్సిపాల్ శిరీన్ ఖాన్ మాట్లాడుతూ, ఇలాంటి వినూత్న ప్రయోగాలు విద్యార్థుల్లో నాయకత్వ పటిమను, సామాజిక



బాధ్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రధానోపాధ్యాయురాలు శిరిన్ ఖాన్ ఉపాధ్యాయులు కృష్ణ, జాకీర్, అమల్ స్టేన్ఫీల్డ్ స్లే ,శంకర్, భానుచందర్ ముఖ్య భూమిక పోషించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని, ప్రజాస్వామ్య విలువలను చాటిచెప్పారు. జన్నారం ప్రాంతంలో ఒక పాఠశాల స్థాయిలో ఇలాంటి డిజిటల్ విప్లవం రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# కామన్‌పల్లి నేతకాని సంఘం నూతన కార్యవర్గం

**జన్నారం, మార్చి 26 (ప్రభాత సమాచారం)** జన్నారం మండలంలోని కామన్‌పల్లి గ్రామంలో నేతకాని సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో సంఘం బలోపేతానికి,సభ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉండాలని నిర్ణయించారు.సంఘం అధ్యక్షులుగా గంధం చిన్నన్న,ఉపాధ్యక్షులుగా జునుగురు లచ్చన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జనరల్ సెక్రెటరీగా దుర్గం రాజేందర్,జాయింట్ సెక్రెటరీగా జునుగురు వెంకటేష్, సెక్రెటరీగా జునుగురు సుదర్శన్,క్యాషియర్లుగా జునుగురు శ్రీనివాస్,జాడి వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా కామెర గంగన్న,సలహాదారులుగా జాడి భానేశ్, తాల్లపెల్లి రాజేష్,జునుగురు గంగన్న,కామెర భానేశ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గంధం చిన్నన్న మాట్లాడుతూ.తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.సంఘం అభివృద్ధికి,సభ్యుల ఐక్యతకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కౌన్సిల్ సమావేశాలకు జర్నలిస్టులకు అనుమతి

## ఎమ్మెల్యే గడ్డం వినోద్ హామీ

**బెల్లంపల్లి, మార్చి 26 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో జరిగే చర్చలను, పట్టణ అభివృద్ధి పనులను ప్రజలకు నేరుగా చేరవేసేందుకు వీలుగా పాత్రికేయులకు సమావేశాల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తామని స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్ హామీ ఇచ్చారు. మున్సిపల్ బడ్జెట్ సమావేశం ముగిసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కౌన్సిల్ సమావేశాల్లో పట్టణ అభివృద్ధికి సంబంధించి జరిగే కీలక చర్చలను, తీసుకునే నిర్ణయాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. పారదర్శకతను పెంచే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పారదర్శకతకు ప్రాధాన్యత కౌన్సిల్ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు చేసే చర్చలు ప్రజలకు తెలియాలని, అందుకు జర్నలిస్టుల భాగస్వామ్యం అవసరమని ఎమ్మెల్యే అన్నారు. వచ్చే సమావేశం నుండి అమలు..




రాబోయే మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నుండి పాత్రికేయులకు అధికారికంగా అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులపై నిఘా జర్నలిస్టుల సమక్షంలో చర్చలు జరగడం వల్ల పట్టణ పురోగతికి మరింత ఊతం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే తీసుకున్న ఈ నిర్ణయం పట్ల స్థానిక జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల మున్సిపల్ పాలనలో మరింత జవాబుదారీతనం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

**జన్నారం, మార్చి 26 (ప్రభాత సమాచారం)** జన్నారం మండల కేంద్రంలోని రామకృష్ణ హాస్పిటల్‌లో ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పట్ల ఒకవేళ జరిగితే తీసుకోవాల్సిన రక్షణ చర్యల పట్ల అవగాహన కల్పించారు వేసవికాలంలో విద్యుత్తు వల్ల అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని అందుకోసం తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బందితోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు





# శిథిలావస్థలో ఎస్సీ హాస్టల్

## ప్రత్యామ్నాయ భవన పరిశీలన

**బెల్లంపల్లి, మార్చి 26 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రడగంబాలబస్తీలో ఉన్న ప్రభుత్వ ఎస్సీ హాస్టల్ భవనం అత్యంత శిథిలావస్థకు చేరుకోవడంతో, విద్యార్థుల భద్రతను దృష్ట్యా దానిని తక్షణమే ప్రత్యామ్నాయ భవనంలోకి మార్చాలని అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ రేణికుంట్ల ప్రవీణ్ గారు, సబ్ కలెక్టర్ మనోజ్ గారు మరియు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్ గారు కలిసి పట్టణంలోని పాత జీఎం ఆఫీస్ భవనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన 'ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ' సమావేశంలో ఈ అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది. రడగంబాలబస్తీ హాస్టల్ భవనం కూలిపోయే స్థితిలో ఉండటంతో, కొత్త భవనం నిర్మించే వరకు విద్యార్థులను సురక్షితమైన చోటుకు తరలించాలని కమిటీ నిర్ణయించింది. ఈ నిర్ణయం మేరకు నేడు అధికారులు పాత జీఎం ఆఫీస్ భవనం వసతులను తనిఖీ చేశారు. పాత జీఎం ఆఫీస్ భవనం విద్యార్థుల వసతికి అనుకూలంగా ఉందా తాగునీరు, విద్యుత్ ఇతర మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయి అనే అంశాలను కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ పరిశీలించారు. భవన పరిస్థితిపై సమగ్ర నివేదికను తయారు చేసి త్వరలోనే జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని, ఆయన ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. విద్యార్థుల చదువుకు ఇబ్బంది కలగకుండా, వారికి మెరుగైన వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు, హాస్టల్ వార్డెన్లు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎంపీపీఎస్ అక్క పెల్లిగూడా పాఠశాల వార్షికోత్సవం

**జన్నారం, మార్చి 26 (ప్రభాత సమాచారం)** జన్నారం మండలం ఎంపీపీఎస్ అక్క పెల్లిగూడ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించటంలో ముందున్నారని గురుకులంలో 22 మంది విద్యార్థులు సీట్లు సాధించడం చాలా గొప్ప విషయం అని, ఈ సందర్భంగా సీట్లు పొందిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య సన్మానించారు, పాఠశాల ప్రధానోపాధ్యయలు జాజాల శ్రీనివాస్ ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వందేమాతరం ఫౌండేషన్ జజురా రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్ది సమాజానికి విలువలు పెంచే విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఈ పాఠశాల ముందుందని, ప్రభుత్వ బడులను



బ్రతికించాలని విద్యార్థుల తల్లిదండ్రులను గ్రామ ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో పొన్కల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ జన్నారం సర్పంచ్ అజ్మీరా కళావతి నందు నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి వచ్చిన ఎం భరత్ సత్యనారాయణమూర్తి. చౌదరి. విజయలక్ష్మి. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజఫర్ అలీ, సభాధ్యక్షులు మండల విద్యాధికారి ఎన్ విజయ్ కుమార్ పాఠశాల సిబ్బంది మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు

# నాకాబందిలో ఆదిలాబాద్ జిల్లా



**నేరాల నియంత్రణకు నాకాబంది నిర్వహణ**
**జిల్లావ్యాప్తంగా 28 చెక్పోస్టుల ఏర్పాటు.**
**రాత్రి 9:00 గంటల నుండి రాత్రి 12:00 వరకు**
**జిల్లాలో పూర్తిగా సరిహద్దుల్లో, పట్టణాల్లో ఏకకాలంలో**
**నాకాబంది నిర్వహించిన జిల్లా పోలీసులు**
**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, అక్రమ రవాణలకు చెక్**
**41 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు,13 నంబర్ ప్లేట్ లేని వాహనాలు స్వాధీనం**
**సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు స్వాధీనం.**
**జిల్లావ్యాప్తంగా ఏకకాలంలో నాకాబంది నిర్వహించిన అన్ని పోలీసు స్టేషన్ అధికారులు**



**ఆదిలాబాద్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
గత రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో నాకాబంది నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఆదేశాల మేరకు బుధవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా 20 పోలీస్ స్టేషన్లో పరిధిలో 28 చెక్పోస్ట్ అనే ఏర్పాటు చేసి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేయడం జరిగింది. నిబంధనలు అతిక్రమించి నంబర్ ప్లేట్ లేకుండా, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ, లైసెన్స్ లేకుండా తిరుగుతున్న వాహనదారులపై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా మహారాష్ట్రతో సరిహద్దుతో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో చెక్ పోస్టను ఏర్పాటు చేసి కట్టడి చేయడం జరిగిందని తెలిపారు. గత రాత్రి ఆదిలాబాద్ పట్టణంలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని మైనర్లు వాహనాలు నడుపుతున్న క్రమంలో పరిశీలించడం జరిగింది, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహనదారులను పరిశీలించడం జరిగింది. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారిపై జరిమానాలు విధించడం జరిగింది. ఈ క్రమంలో ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 41 డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, నంబర్ ప్లేట్ లేని 13 ద్విచక్ర వాహనాలు, సరైన ధ్రువపత్రాలు లేని మూడు ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలు ఒక కారు ఒక కంటైనర్ వాహనం స్వాధీనం చేసుకున్నట్లు, అదేవిధంగా జైనథ్ పిప్పర్ వాడ చెక్పోస్ట్ వద్ద అక్రమంగా అనుమతులు లేకుండా రెండు బొలెరో వాహనంలో తరలిస్తున్న ఆరు ఎడ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, మావల ఎస్హెచ్ఓ రాహుల్ కాంత్ ఐపిఎస్, సిఐలు ఎస్సైలు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో పాల్గొన్నారు.



## ఉపాధికూలీలపై తేనేటీగల దాడి

### పలువురికి గాయాలు

**దండేపల్లి, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
ఉపాధిహామీ పనులకు వెల్లిన ఉపాధిహామీ కూలీలపై తేనేటీగలు దాడి చేయడంతో పలువురికి గాయాలు అయ్యాయి. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రానికి చెందిన 15 మంది కూలీలు గురువారం ఉదయం సమీప అడవిలోలో ఉపాధిపనులకు వెల్లారు. పక్కనే చెట్టుపై ఉన్న తీనేటీగలగుంపు ఒక్కసారిగా దాడి చేసి గాయపర్చడంతో 108 అంబులెన్సుకు సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది ట్రీట్మెంట్ కోసం దండేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయలపాలైన జిల్లపల్లి గంగవ్వ, జిల్లపల్లి శశికమార్, చిపిరి సెట్టి సతన్న, చిపిరిసెట్టి పద్మ, సుజాత లను బెటర్ ట్రీట్మెంట్ కోసం లక్షెట్టిపేట ఆసుపత్రికి తరలించారు.

# ప్రమాదాల నివారణనే ప్రధాన లక్ష్యం



**జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత కార్యక్రమాలు.**
**అరైవ్ ఆలైవ్‌లో భాగంగా రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లకు పెయింటింగ్ కార్యక్రమం.**
**ప్రమాదాలను నివారించి ప్రాణనష్టాన్ని తగ్గించడమే లక్ష్యం**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను రక్షించడం పోలీస్ శాఖ యొక్క ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా ప్రధాన రహదారులు, గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లపై స్పీడ్ బ్రేకర్లకు స్పష్టంగా కనిపించేలా పెయింటింగ్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రాత్రి సమయంలో వాహనదారులు సులభంగా గుర్తించి వేగాన్ని నియంత్రించుకునేందుకు ఈ చర్యలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అత్యధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలే ప్రమాదాలకు ప్రధాన కారణాలని ఎస్పీ తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంతో పాటు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ప్రమాదాలను నివారించి ప్రాణనష్టాన్ని తగ్గించడమే లక్ష్యంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తారని తెలిపారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి సురక్షిత రహదారుల నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.



## చోరీ కేసులో నిందితుడికి జైలు

**జైనథ్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
జైనాథ్ పీఎస్‌లో నమోదైన క్రైం నెం.253/2025, సీసీ నెం.179/2026 (సెక్షన్లు 331(4), 305 బీఎన్‌ఎస్) కేసులో నిందితుడు మడవి సోనేరావు (30), దీపాయిగూడ గ్రామం, జైనాథ్ మండలం నివాసి, దొంగతనం ఘటనకు సంబంధించి న్యాయస్థానం శిక్ష విధించింది. తేదీ 11.10.2025న జరిగిన దొంగతనం కేసులో నిందితుడు కోర్టులో తన తప్పును అంగీకరించగా, అదనపు జేఎఫ్సీఎం న్యాయమూర్తి శ్రీమతి చింతల దివ్యవాణి గారు 6 నెలల సాదా జైలు శిక్షతో పాటు రూ.100 జరిమానా విధించారు. ఈ కేసులో ఎస్సై పవార్ గౌతమ్ ఫిర్యాదు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. ప్రభుత్వ తరపున ఏపీపీ షహీన్ సుల్తానా వాదనలు వినిపించారు. నేరాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

## జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**ఆదిలాబాద్ జిల్లా జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్, బ్యాంకు పర్సన్ ఇన్చార్జ్ రాజర్షిషా అన్నారు. గురువారం స్థానిక సినిమారోడ్ లోని జిల్లా సహకార కేంద్ర ప్రధాన కార్యాలయంలో 98వ మహాజన సభ కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఆర్థిక స్థితిగతులు, బడ్జెట్ అంచనాలు, ఉద్యోగుల వేతన సవరణ ఒప్పందాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకు నిర్వహణలో పారదర్శకతను పెంచేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా బ్యాంకు వ్యయ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బ్యాంకు ఖర్చులను తగ్గించి, లాభాల బాటలో నడిపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. ప్యాక్స్ పరిధిలో రుణాల రికవరీ ఆశించిన స్థాయిలో లేని చోట ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రికవరీ రేటును పెంచడం ద్వారానే బ్యాంకు బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని రైతులకు పెట్టుబడి సాయం అందించడంలో డీసీసీబీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. సహకార సంఘాల బలోపేతం ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పురోగతి సాధిస్తుందని వివరించారు. నానో యూరియా స్టాక్ ను అధిక మొత్తంలో నిల్వ ఉంచుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సీఈఓ రవి కుమార్, జీఎం సూర్య ప్రకాష్, డిఆర్ ఓఎస్డి సింహచలం, సీనియర్ అధికారులు, పిఏసిఎస్ పిఐసి చైర్మన్లు, నాబార్డ్, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మీ-సేవా కేంద్రాల తనిఖీ

**నిర్మల్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ప్రజలకు అందుతున్న మీసేవా సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఇ-జిల్లా మేనేజర్ నదీమ్, జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి కుంటాల, భైంసా, కుబీర్ మండలాల్లోని మీసేవా కేంద్రాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాలలో అందిస్తున్న సేవలపై సమగ్రంగా పరిశీలించారు. పౌరుల నుండి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు తప్ప ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయకూడదని స్పష్టంగా ఆదేశించారు. సేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం, ఆలస్యం జరగకుండా చూడాలని, ప్రతి దరఖాస్తును సమయానికి పరిష్కరించాలని సూచించారు. అలాగే, ఈఎస్‌డీ కార్యాలయం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అధికారులకు తెలిపారు. కేంద్రాలలో పారదర్శకత ఉండేలా అవసరమైన సూచనలు ఇచ్చారు. మీసేవా కేంద్రాలలో ప్రజలకు ఏవైనా ఉల్లంఘనలు కనుగొనబడిన పక్షంలో ఈఎస్‌డీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం

## ఎమ్మెల్యే గడ్డం వినోద్ - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**బెల్లంపల్లి, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మున్సిపల్ కమిషనర్ సంపత్, చైర్ పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్ సత్యనారాయణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు అందించాలని, ఈ మేరకు మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను, ఇతర పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించేందుకు డి ఎం ఎఫ్ టి నిధుల నుండి ఆటోలు అందించడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సి.ఎస్.ఆర్. నిధుల నుండి 2 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, విద్యుత్ బిల్లులు తగ్గించే ఆలోచనలో భాగంగా సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో నిరంతరం త్రాగునీటిని సరఫరా చేసేందుకు పనులు కొనసాగుతున్నాయని, ముల్కల్ల నుండి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో సమృద్ధిగా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని వార్డులలో సిబ్బంది కొరత ఉన్నట్లయితే సమకూర్చుకునేందుకు పాలకవర్గం సమన్వయంతో చర్యలు తీసుకోవచ్చని, ప్లాస్టిక్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం విక్రయించి మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లలో షాపులు తీసుకున్న వారి వద్ద నుండి అద్దె క్రమం తప్పకుండా వసూలు చేయాలని, ఖర్చులు తగ్గించి ఆదాయం పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2026-27 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ 32 కోట్ల 42 లక్షల రూపాయల అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారని, ఇందులో 4 కోట్ల 77 లక్షల రూపాయలు సాధారణ ఆదాయం ( గ్రాంట్లు కాకుండా), 26 కోట్ల 28 లక్షల రూపాయల గ్రాంట్లు, 81 లక్షల రూపాయల డిపాజిట్లు, అడ్వాన్సులు, 55 లక్షల రూపాయల నిలువ ఉంటుందని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో 1 సంవత్సర కాలంలో మురికివాడలను పూర్తిగా అభివృద్ధి చేసే విధంగా అందరి సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, మున్సిపల్ పరిధిలోని పారిశుద్ధ్యం, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంపై పాలకవర్గ సభ్యులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని రంగాలను అభివృద్ధి చేసే విధంగా బడ్జెట్ కేటాయించడం జరుగుతుందని, ఆయా కేటాయింపుల ప్రకారంగా నిధులను వినియోగించి అభివృద్ధి చర్యలు చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అర్హత గల ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ వార్డుల కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







## రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆర్ఐ సంతోష్ కుటుంబాన్ని పరామర్శించిన

# జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**భీంపూర్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
తాంసీ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ)గా విధులు నిర్వహిస్తూ, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మరణించిన మడపాచీ సంతోష్ కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం పరామర్శించారు. భీంపూర్ మండలం కరంజి (టి) గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ప్రభుత్వం తరపున ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని కోరుతూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, భీంపూర్, తాంసి తహసీల్దార్లు రమేష్, లక్ష్మి, కలెక్టరేట్ ఏవో వర్ణ, రెవెన్యూ అధికారులు కార్తీక్, రాజేశ్వర్, కుటుంబ సభ్యులు సంగీత, చంద్ర శేఖర్, రుతిక్, తదితరులు పాల్గొన్నారు.

# రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మామడ ఎస్సై

**మామడ, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
బాధితుడిచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేయకుండా లంచం తీసుకున్న ఎస్సైను ఆదిలాబాద్ యూనిట్ ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిర్మల్ జిల్లా మామడ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న టిఅశోక్ గురువారం ఎస్సై క్వార్టర్‌లో రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు మాటు వేసి పట్టుకున్నారు. ఓ కేసులో వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయకుండా ఉండడానికి ఓ వ్యక్తి ఎస్సైని సంప్రదించగా అందుకు డబ్బులు డిమాండ్ చేయడంతో సదరు వ్యక్తి ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ అధికారులు వల పన్ని ఎస్సైను పట్టుకున్నారు. విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడినందుకు గాను



ఎస్సైపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, ఎస్సైను అరెస్టు చేసి కరీంనగర్‌లో హాజరు పరిచామని అధికారులు వివరించారు.

# రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

## మరోకరికి తీవ్ర గాయాలు



**గుడిహత్నూర్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
మండలంలోని సీతాగొంది గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువతి మృతి చెందగా, మరోకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం... గురువారం ఉదయం నాందేడ్‌కు వెళ్లేందుకు కోల్హారి గ్రామానికి చెందిన కాగ్నే అయోధ్య బాయి తన కుటుంబ సభ్యులు కాగ్నే అశ్విని, కాగ్నే వసంత్ రావు, సింధే శ్రావణితో కలిసి ఆటోలో అదిలాబాద్ రైల్వే స్టేషన్‌కు బయలుదేరారు. మార్గమధ్యంలో సీతాగొంది గ్రామం వద్ద వెనుక నుంచి అతివేగంగా వచ్చిన గుర్తుతెలియని లారీ ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న అశ్విని, వసంత్ రావుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి బాధితులను అదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డ్యూటీ డాక్టర్ అశ్వినిని పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఇక అయోధ్య బాయి, శ్రావణి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. తీవ్రంగా గాయపడిన వసంత్ రావును మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు.



# మున్సిపల్ పన్నులను 100 శాతం వసూలు చేయాలి

**మంచిర్యాల, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
మున్సిపల్ పరిధిలో పన్నులను 100 శాతం వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పన్నుల వసూలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధి కొరకు పన్ను వసూలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న బకాయిలను త్వరితగతిన వసూలు చేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. పన్నుల వసూలు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు అందించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వేసవి కాలం అయినందున ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు నిబంధనల ప్రకారం త్వరగా ఇల్లు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో

# శ్రీరామనవమి వేడుకలు ప్రారంభం



**తాండూర్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పలు గ్రామాలతో పాటు మాదారం టౌన్ షిప్ శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, ఋత్విగ్వరణం, దీక్షధారణ, అంకురార్పణ, కలశ స్థాపన కార్యక్రమాలను ఆలయ అర్చకులు, వేద పండితులు ముద్దు అవధూత శర్మ వైభవంగా జరిపించారు. శ్రీరామనవమిని పునస్కరించుకొని గురువారం శ్రీ సీతారాముల ఎదుర్కోలు వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ద్వారకాపూర్‌లో రాములవారి కల్యాణం కోసం భద్రాచలం నుండి వచ్చిన గోటితో ఒలిచిన తలంబ్రాలు, ముత్యాలు, పట్టువస్త్రాలు ఆలయ కమిటీకి తాండూర్ మాజీ ఎంపీపీ మాసాడి శ్రీదేవి శ్రీరాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎల్లాకుల రవి, చెంద్రగిరి శ్రీనివాస్, సురేష్, లక్ష్మణ్, కన్నాల మాజీ సర్పంచ్ జిల్లపల్లి స్వరూప వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ దూగుట స్వప్న, పూజారి విష్ణు పాల్గొన్నారు.



## అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం


**ఆసిఫాబాద్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో అక్రమ కార్యకలాపాల పై ఉక్కుపాదం మోపాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ పోలీస్ అధికారులను గురువారం ఒక ప్రకటనలో ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఇసుక అక్రమ రవాణా ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలు నిర్వహించే వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే గత రెండు రోజులలో జిల్లా వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఈస్గాం పీఎస్ పరిధిలో 6. కాగజ్‌నగర్ లో3. కౌటాలలో 1. కేరమేరి లో 1. బెజ్జుర్ లో పోలీస్ స్టేషన్ పరిధిలో 1 చొప్పున కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే ఇస్గాం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లను బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఘటనలపై రెండు ఎక్స్‌టార్షన్ కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు.

## ఆధార్ యుఐడిఏ రాష్ట్రా అసిస్టెంట్ మేనేజర్ మీటింగ్

**ఆదిలాబాద్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం రాష్ట్ర యుఐడిఏ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ శ్రవణ్ కుమార్ జిల్లాలోని అన్ని ఆధార్ సెంటర్ల మీసేవ ఆపరేటర్స్ తో ఆధార్ పైన స్పెషల్ డేటా క్వాలిటీ అండ్ డేటా రిజెక్షన్ యుఐడిఏ అవగాహన సదస్సు నిర్వహించారు. ఇట్టి మీటింగ్ లో ఈ. డి.యం రవి ,మీసేవ ఆపరేటర్ భాస్కర్,నరేష్ యాదవ్,తనవీర్ ,సుధాకర్ , శ్రీకాంత్ జతల, సర్ఫరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## పనులను వేగవంతం చేయాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

బాలసదనం భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో చేపట్టిన బాలసదనం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనం భవన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారి విస్తరణలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి



**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మందమర్రి, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

జాతీయ రహదారి 63 విస్తరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం తిమ్మాపూర్ ప్రాంతంలో ఆర్మూర్ నుండి చంద్రాపూర్ జాతీయ రహదారి 63 పనులను మండల తహసిల్దార్ సతీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన జాతీయ రహదారి విస్తరణ పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మందమర్రి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును మండల తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను నిబంధనలకు లోబడి చేపట్టేలా అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులను



వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను, ఇతర పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. నివాసాల నుండి సేకరించిన చెత్తలో ఉపయోగకరమైన వాటిని వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని తెలిపారు.

## ఇస్రోను సందర్శించి.. అంతరిక్ష సాంకేతికతను వీక్షించి




**ఆసిఫాబాద్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

జిల్లాకు చెదిన విద్యార్థులు గురువారం ఇస్రోను సందర్శించి అంతరిక్ష సాంకేతికతను ప్రత్యక్షంగా వీక్షించారు. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి ఉత్తర్వులతో 'హర్ ఇండియన్ కా మూన్ షాట్ - శ్రీహరికోట విజిట్ 2026' ఇస్రో విద్యా పర్యటనకు జిల్లా నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన కార్తీక్, శివచరణ్, సాక్షిత్, దిలీప్, హర్షిత్, ఆకాష్, అంజన్నలు ఎంపిక కాగా జిల్లా సైన్స్ అధికారి మధుకర్ ఆధ్వర్యంలో అంతరిక్ష సాంకేతికతను ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరిక్ష కలలకు ఇస్రో యాత్ర దారి చూపుతుందన్నారు. ఈ నెల 25 నుంచి 27 వరకు నిర్వహించే ప్రత్యేక యాత్రలో రాష్ట్రంలోని ఏడు జిల్లాల నుంచి 72 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌ను సందర్శించి రాకెట్ ప్రయోగాల విధానం, ఉపగ్రహాల నిర్మాణం, ఆధునిక అంతరిక్ష సాంకేతికతలను ప్రత్యక్షంగా పరిశీలించారు. శాస్త్రవేతలతో జరిగిన ప్రత్యక్ష చర్చల ద్వారా విద్యార్థులు తమ సందేహాలకు సమాధానాలు పొందారు.

## శ్రీరామనవమికి ఆలయాలు ముస్తాబు

**ఆసిఫాబాద్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో శుక్రవారం నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు ఆలయాలను ముస్తాబు చేశారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్ కోదండరామలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవానికి నిర్వహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జనకాపూర్ ఆలయం నుంచి పాత అటవిశాఖ చెక్‌పోస్టు వరకు ప్రత్యేక అలంకరణ చేయడంతో పాటు మైకులు ఏర్పాటు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 12:03 గంటలకు పునర్వసు నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నసుముహూర్తంన జరుగనున్న కల్యాణ వేడుకకు వేలాదిగా భక్తులు తరలిరానున్నారు. గురువారం ఆలయం వద్ద పందిర్లు వేసి



పాలపొరక కార్యక్రమంతో పాటు తలంబ్రాల తయారీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఇరుకుల్ల మంగ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టారు. కోదండ రామలయంలోని శ్రీ సీతరామ, లక్ష్మణ, హనుమాన్ సమేతంగా ఉన్న గర్భగుడితో పాటు శివాలయం, సాయి మందిరాన్ని పూలంతో అందంగా అలంకరించారు. మహిళలు మార్కెట్ కమిటీ ఛైర్మన్ మంగ ఆధ్వర్యంలో కల్యాణానికి కావాల్సిన తలంబ్రాలను సిద్ధం చేశారు. కాగా శ్రీరామ నవమిని పురష్కరించుకొని ఆలయ అవరణలో నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతుండగా గత మూడేళ్ల నుంచి జిల్లా కేంద్రానికి చెందిన వేద పండితుడు నిమ్మకంటి సంతోష్‌శర్మ అన్నదానం చేపడుతు న్నారు. ఆదివారం ఉదయం 4 గంటలకు స్వామివారి సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. బెజ్జూరు మండలంలో శ్రీరామనవమి పర్వ దినాన్ని పురస్కరించుకొని మండలం లోని ఆలయాలు ముస్తాబవుతున్నాయి. మండల కేంద్రంతో పాటు ఎల్కపల్లి, చిన్నసిద్దాపూర్, సలుగుపల్లి, బారెగూడ తదితర గ్రామాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. తిర్యాణి మండల కేంద్రంలోని కుమరం భీం చౌరస్తాలో శ్రీరామనవమికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సర్పంచ్ రాజేష్ తెలిపారు. సుమారు పది వేల నుంచి పదిహేను వేల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని తనెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, సిబ్బంది రాజేందర్, లింగేష్ పాల్గొన్నారు. రెబ్బెన మండల కేంద్రంలని శ్రీ కోదండరామాలయంతో పాటు గోలేటి, వంకులం గ్రామాల్లో కోదండరామాలయాల కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. గోలేటిలో సింగరేణి యజమాన్యం ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాన్ని వైభవం నిర్వహిస్తారు. రెబ్బెన, వంకులం గ్రామాల్లో కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. సిర్పూర్(యు) మండలంలో ఆలయాలు శ్రీరామనవమికి ముస్తాబ య్యాయి. ఈ మేరకు ఆలయ కమిటీలు ఏర్పాట్లు పూర్తి చేశారు.



## పోలీసుల డీఏలు విడుదల చేయాలి

**కాగజ్‌నగర్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు అసెంబ్లీలో హోంశాఖకు సంబంధించిన పలు సమస్యలను ప్రస్తావించారు. పోలీసులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు విడుదల చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో నేరాలు, పోక్సో కేసులు పెరుగుతున్నాయని, గిరిజన మహిళల అక్రమ రవాణా, విద్యాసంస్థల్లో డ్రగ్స్ విక్రయాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మావోయిస్టులు సాధారణ జీవితంలోకి రావడం సానుకూలమని, కానీ వారిని ప్రోత్సహించే విధానాలు ఉండకూడదని ఆయన అన్నారు.

## 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్

**చింతలమానేపల్లి, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

కొమరంభీం జిల్లా, చింతలమానేపల్లి మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. మహారాష్ట్రలోని అహేరి ప్రాంతానికి తరలిస్తున్న వాహనాన్ని తనిఖీ చేసి, 60 బస్తాల సన్న బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, వాహనాన్ని సీజ్ చేశారు. అహేరికి చెందిన నేహాల్ షేక్ ఆధ్వర్యంలో స్థానిక దళారుల సహాయంతో అక్రమ రవాణా జరుగుతున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలు

**నిర్మల్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ ఒలంపియాడ్ పాఠశాలలో శ్రీరామనవమి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన శ్రీ సీతారాముడు, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీ సీతారాముల కల్యాణ ఘట్ట కార్యక్రమం చేపట్టారు.





## ఉచిత వృత్తి నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలి

### డిపిఎం మల్లేష్

**ఆదిలాబాద్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫాం దుస్తులు కుట్టేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ సెర్ప్, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో స్థానిక న్యాక్ శిక్షణ కేంద్రంలో తలమడుగు మండలానికి మహిళలకు నాలుగు రోజుల పాటు నిర్వహించిన వృత్తి నైపుణ్య శిక్షణ గురువారం ముగిసింది. శిక్షణలో 39మంది మహిళలు పాల్గొన్నారు. శిక్షణ ముగింపు కార్యక్రమంలో డిపిఎం మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉచిత వృత్తి నైపుణ్య శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. స్వయం ఉపాధి పొందడంలో ఈ లాంటి శిక్షణలు ఎంతో దోహద పడుతాయన్నారు. శిక్షణ సమయంలో శిక్షణార్థులు కుట్టిన యూనిఫాంలను పరిశీలించిన ఆయన పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలను కుట్టి అందించాలని సూచించారు. న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ స్వప్న రాణి మాట్లాడుతు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. శిక్షణ పొందిన మహిళలు తమ నైపుణ్యంతో టేలర్లుగా ఎదిగి మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జి మహేష్ కుమార్, ట్రైనర్ ఖదీరా బేగం, సిబ్బంది దీపక్, కరణ్ పాల్గొన్నారు.







## విధులను నిర్లక్ష్యం చేస్తున్న వారిపై చర్య తీసుకోండి

**ఖానాపూర్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న నలుగురు ఉద్యోగులు విధులను నిర్వహించకుండా వేతనాలు తీసుకుంటున్నారని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. నలుగురు ఉద్యోగు లు విధులకు హాజరు కాకుండా అక్కడ సిబ్బందిని తక్కువ వేతనాలకు ఏర్పాటు చేసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎంపీడీవో సహకారంతోనే వీరు విధులను విస్మరిస్తున్నారని విచారణ జరిపి చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నరేష్ తదితరులున్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**కుభీర్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
మండలంలోని రంగశని గ్రామానికి చెందిన చావాన్ గణేష్ 55 అనే వ్యక్తి గురువారం మద్యం మత్తులో గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన. జవాన్ గణేష్ అనే వ్యక్తి గత కొంత కాలం నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం తాగుతూ గ్రామంలో ఏ పని పాట లేకుండా తిరుగుతుంది కదా. గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి సాయంత్రం తన వ్యవసాయ క్షేత్రం నుంచి నాలుగు గంటలకు ఇంటికి తిరిగివచ్చి ఇంటి వద్ద వాంతులు చేసుకోవడంతో వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించడం వెంటనే బైంసా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స చేస్తుండగ చెందినట్లు తెలిపారు. రమేష్ ఇచ్చి న పిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## కౌన్సిలింగ్‌తో తిరిగి మళ్లీ ఒక్కటైన దంపతులు

**ముథోల్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా భైంసా ఎస్పీ క్యాంపు ఆఫీస్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తూ సత్ఫలితాలు అందిస్తోంది. ఈ నేపథ్యంలో భైంసా పట్టణానికి చెందిన భార్యాభర్తలు గత కొన్ని నెలలుగా మన స్పర్థలతో దూరంగా ఉంటున్నారు. వారి సమస్యను శ్రద్ధగా విన్న పోలీసులు, కౌన్సిలింగ్ నిర్వహించి పరస్పర అవగాహన కల్పించారు. పోలీసుల సమర్థమైన చొరవతో ఆ దంపతులు తమ విభేదాలను మరచి మళ్లీ కలిసిపోయి ఆనందంగా




జీవించేందుకు నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా దంపతులు ఎస్పీ జానకి షర్మిలకి కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి





**మంచిర్యాల, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ 1 రాజీవ్ నగర్ లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అధికారులతో కలిసి పారిశుధ్యం, అభివృద్ధి పనుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనలకు లోబడి త్వరగా ఇల్లు నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మురుగు కాలువ సమస్య, పట్టణ ఆరోగ్య ఉప కేంద్రంలో నెలకొన్న సమస్యలు, ఇంటి పైనుండి విద్యుత్ తీగలు వెళ్లడంతో నిర్మాణ పనులకు ఆటంకం కలుగుతుందని ప్రజలు జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు త్రాగునీరు, వీధి దీపాలు, మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.



## బార్ అసోసియేషన్ ఎన్నికలు

**ఆదిలాబాద్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. నూతన అధ్యక్షుడిగా ఐదవసారి ఎన్రాల నగేష్ గెలుపొందారు. అసోసియేషన్ కార్యాలయంలో గురువారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్ష పదవి కోసం ఎన్రాల నగేష్, రమ ణా రెడ్డి, శ్రీరాం, సంజయ్ రెడ్డి పోటీపడ్డారు. 13 ఓట్లతో రమణారెడ్డిపై నగేష్ విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శి పదవికి కేమ శ్రీకాంత్, డి.ఎస్.పి శర్మలు పోటీ పడగా 15 ఓట్ల తేడాతో కేమ శ్రీకాంత్ గెలుపొందారు. కోశాధికారిగా జాదవ్ సంగీత, సంయుక్త కార్యదర్శిగా కొర్రి రమణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా మదన్ మోహన్ వ్యవహరించారు.

## సౌదీలో నిర్మల్ వాసి మృతి

**నిర్మల్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**



సౌదీ అరేబియాలో రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిర్మల్ వాసి గురువారం మృతి చెందారు. సౌదీ అరేబియా ఓమ్ లోజ్ మదీనా ప్రాంతంలో వారం రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో నిర్మల్ పట్టణంలోని సోఫీ నగర్ కు చెందిన మహమ్మద్ జావిద్(42) తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందడం కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. జావేద్ కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఉపాధి కోసం రెండున్నర సంవత్సరాల క్రితం నిర్మల్ నుండి సౌదీ కు వెళ్లారు. మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.



# రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం





## ఆదిలాబాద్ జిల్లా జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం మావల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్షాధార ప్రాంతాల అభివృద్ధి పథకం పై రైతు శిక్షణ, ఆస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు బాగుంటేనే రాజ్యం బాగుంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 21,000 విత్తన కిట్లను పంపిణీ చేస్తున్నామని, ఒక్కో కిట్ విలువ సుమారు ?500 ఉంటుందని తెలిపారు. రైతులు కేవలం సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. భూమి లేని వారు తేనెటీగల పెంపకం వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించేందుకు కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు నాబార్డ్, ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా 35% నుండి 45% వరకు సబ్సిడీ లభిస్తుందని, ఇందుకోసం రైతులు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ లుగా ఏర్పడాలని పిలుపునిచ్చారు. ఎఫ్.పి.ఓలకు అవసరమైన భూమిని కేటాయించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి నానో యూరియాను వినియోగించాలని, ఆవు పేడ, మూత్రంతో చేసే ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఎస్టీ రైతులకు ప్రత్యేకంగా హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్‌లో 7 నుండి 10 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇప్పిస్తామని వెల్లడించారు. రైతులు ఎవరూ ధైర్యం కోల్పోవద్దని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే హెల్ప్‌లైన్ నంబర్ 14416 కి కాల్ చేయాలని సూచించారు. పలువురు రైతులు వినాయక్ చౌక్ లోని రైతుబజార్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరగా, కమిటి ఏర్పాటు చేసి పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అంతకుముందు శాస్త్రవేత్తలు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, ప్రకృతి సాగు ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం రైతులకు ఉచితంగా కూరగాయల విత్తన, ఇతర కిట్లను కలెక్టర్ పంపిణీ చేసి తేనెటీగల పెంపకం వివరాలను అడిగి తెలుసుకున్నారు

# మహిళా ఆపద్బాంధవురాలు "పోలీస్ అక్క"



**ప్రజలలో విశేష ఆదరణ పొందుతున్న పోలీసు అక్క కార్యక్రమం - బాలికలు స్వయంగా చేస్తున్న ఫిర్యాదులు**
**ఈ సంవత్సరం 17 బాల్యవివాహాలు నిలిపివేయడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అక్క సిబ్బంది.**
**నెల రోజుల వ్యవధిలో 131 అవగాహన కార్యక్రమాలు, 60 గ్రామాలను సందర్శించిన పోలీస్ అక్క సిబ్బంది**
**నెల రోజులలో 25 ఫిర్యాదుల స్వీకరణ - పోలీస్ అక్క సిబ్బందితో సమావేశం.**
**ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంస పత్రాలతో అభినందన - అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో మహిళలు చిన్నారుల రక్షణకై ప్రారంభించబడిన పోలీసు అక్క అనే కార్యక్రమానికి విశేష ఆదరణ లభించడం జరుగుతుంది. ఈరోజు పోలీసు ముఖ్య కార్యాలయం నందు పోలీసు అక్క సిబ్బందిచే ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొదటగా జిల్లావ్యాప్తంగా ప్రజలచే విశేష ఆదరణ పొందుతున్న "పోలీస్ అక్క" సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. బాల్య వివాహాలు నిలిపివేయడంలో, మహిళలపై జరుగు నేరాలు ఆపడంలో, ఆకతాయిల వేధింపులు నిరోధించడంలో బాలికలు ముందుంటూ పోలీసు అక్క కు ఫిర్యాదు చేయడంతో షీ టీం బృంద సభ్యుల సహాయం చెత సమస్యల పరిష్కారాలకు కృషి చేయడం జరుగుతుంది. వేధింపులు గురైన సమయంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటూ మహిళలకు అండగా ఉంటుంది "పోలీసు అక్క". ఈ నెల రోజుల వ్యవధిలో షీ టీం బృంద సభ్యులచే మరియు పోలీసు అక్క అనే కార్యక్రమం ద్వారా జిల్లావ్యాప్తంగా 45 ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు జిల్లా పోలీసు వ్యవస్థ ఎలాంటి కష్ట సమయంలోనైనా అత్యవసర సమయంలోనైనా అందుబాటులో ఉంటూ, ఆపద్బాంధవుడిగా వ్యవహరిస్తూ సేవలందిస్తుందని తెలిపారు. చిన్నారులు తమ సొంత కుటుంబ సభ్యులతో ఉండే విధంగా పోలీసు అక్క సిబ్బందికి పాఠశాలల్లో కళాశాలల్లో జరిగే ప్రతి విషయాలను పంచుకోవాలని తెలిపారు. పాఠశాలలో, కళాశాలలో, రోడ్లపై, ఇతర ప్రదేశాలలో ఎలాంటి వేధింపులు జరిగినా వెంటనే డయల్ హండ్రెడ్ లేదా ఆదిలాబాద్ షీటీం 8712659953 నెంబర్ ద్వారా సంప్రదించి, సహాయం పొందవచ్చును తెలిపారు. నెల రోజుల వ్యవధిలో పోలీస్ అక్క సిబ్బంది 60 గ్రామాలను సందర్శించి 131 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఇందులో దాదాపు 25 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఆకతాయి వేధింపుల కారణంగా పదిమందికి కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించడం జరిగిందని. అదేవిధంగా పలువురి పై ఈ పెట్టి కేసులు ఎఫ్ఐఆర్ కేసులు నమోదు చేయడం జరిగిందని. స్వయంగా చిన్నారులు, విద్యార్థులు ఇచ్చిన సమాచారంతో ఇప్పటివరకు 17 బాల్యవివాహాలను నిలిపివేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెలరోజుల వ్యవధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విమెన్ పి ఎస్ ఇన్స్పెక్టర్ బిడి ప్రేమ్ కుమార్, షీ టీం బృందం ఏఎస్ఐ సుశీల, హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ, పోలీస్ అక్క సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్తు సిబ్బంది ధర్నా

**ముథోల్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

టీవీఏఈజెఎసి ఆధ్వర్యంలో ఆర్టిజన్ కార్మికులకు సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ సిబ్బంది బైంసా డివిజన్ కార్యాలయం ముందర ధర్నా నిర్వహించారు. విద్యుత్తు ఆర్టిసిన్ ఆన్మాన్యుడ్,పీసురేట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు 30 రోజుల పని దినాలు కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టినట్టు వెల్లడించారు. తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఈ ధర్నా విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా టీవీ ఏఈ జేఏసీ బైంసా డివిజన్ అధ్యక్షుడు పి. సురేష్ ,కార్యదర్శి రాజేంద్రప్రసాద్, సహాయ అధ్యక్షుడు లక్ష్మణ్, సహాయ కార్యదర్శి నరసయ్య, సభ్యుడు మారుతి డివిజన్ కార్మికులందరూ పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో ఇంధన కొరత లేదు

## పుకార్లను నమ్మవద్దు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇటీవల కొన్ని పెట్రోల్ బంకుల వద్ద క్యూ లైన్లు కనిపిస్తున్న నేపథ్యంలో, పరిస్థితిని సమీక్షించి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో ఇంధన కొరత ఉందంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అపోహలేనని స్పష్టం చేసిన కలెక్టర్, అవసరం లేకపోయినా ప్రజలు బంకుల వద్దకు చేరుకోవడం వల్ల అనవసర రద్దీ ఏర్పడుతోందన్నారు. పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా కొనసాగుతోందని, పెట్రోల్ బంకుల అసోసియేషన్ ప్రతినిధులు కూడా తమ వద్ద తగిన నిల్వలు ఉన్నట్లు ధృవీకరించినట్లు తెలిపారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్, సరఫరా ప్రక్రియ యథావిధిగా కొనసాగుతోందని, వినియోగదారులు ఆందోళన చెందవద్దని సూచించారు. పరిస్థితిని దగ్గరగా గమనించేందుకు అదనపు కలెక్టర్లు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అవసరమైన చోట్ల వెంటనే చర్యలు తీసుకునేలా అధికారులను అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియా లేదా ఇతర మార్గాల్లో వ్యాపిస్తున్న అసత్య ప్రచారాలను నమ్మి ప్రజలు 'పానిక్ బాయింగ్'కు పాల్పడవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని భరోసా ఇచ్చారు.

# గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించిన విద్యార్థులు

**దండేపల్లి, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

దండేపల్లి మండలంలోని తాళ్ళపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల పరీక్షలు రాయగా ప్రతిభ కనబరిచి గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించారు ఒకే పాఠశాలనుండి ఏడుగురు సీట్లు సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భానవత్ ప్రభాకర్ ఉపాధ్యాయులు పొలంపెల్లి రామరాజు శ్రీనివాస్. మీనాక్షిలు విద్యార్థులను అభినందించారు



# ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో జరగనున్న పదవతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టాస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 నుండి 27 వరకు పదవ తరగతి, ఏప్రిల్ 28 నుండి మే 5 వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని, పరీక్షా సమయాలు ఉదయం 9:00 నుండి 12:00 వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు ఉంటాయని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, అందులో 4 పదవతరగతి, 3 ఇంటర్మీడియట్‌కు కేటాయించినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో సీసీటీవీ కెమెరాల నిఘా ఉండాలని, తాగునీరు, వెలుతురు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా పత్రాల రవాణా, భద్రత కోసం పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని, విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం 7 గంటల నుండే ఆర్టీసీ బస్సులను నడపాలని సూచించారు. అదే విధంగా మార్చి 29 ఆదివారం రోజు జరగనున్న 'ఉల్లాస్' అక్షరాస్యత పరీక్షపై కలెక్టర్ సమీక్షిస్తూ,. జిల్లాలో సుమారు 20,000 మంది గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభ్యాసకులు ఈ పరీక్షకు హాజరవుతున్నారని, వారందరూ ఉత్తీర్ణులయ్యేలా చూడాలని లెర్నింగ్ సెంటర్ల నిర్వాహకులకు దిశానిర్దేశం చేశారు. వారందరికీ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకునేలా చూడాలని, బేస్‌లైన్ టెస్టులకు హాజరుకాని వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి రాజేశ్వర్, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, డిఆర్డీఓ రవీందర్ రాథోడ్, ఓపెన్ స్కూల్ కో–ఆర్డినేటర్లు అశోక్, సుజాత్ ఖాన్, కలెక్టరేట్ పర్యవేక్షకురాలు శైలజా, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.





## కొత్తపేట పాఠశాలలో ముందస్తు శ్రీరామ నవమి వేడుకలు

**జన్నారం, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలు గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు పండుగను పురస్కరించుకొని విద్యార్థులు సీతారాముల వేషధారణలో అందరిని అలరించారు చిన్ని రామయ్యగా, సీతమ్మ తల్లిగా అలంకరించుకున్న చిన్నారుల ప్రదర్శన అందరినీ మంత్రముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బిక్కు మాట్లాడుతూ, విద్యార్థులకు చిన్నతనం నుంచే మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయురాలు సౌందర్య ఆధ్వర్యంలో విద్యార్థులకు రామాయణ విశిష్టతను వివరించారు. అనంతరం వేషధారణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించింది. పాఠశాల ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అవయవ, నేత్ర మరియు శరీర దానంపై అవగాహన ర్యాలీ

**బెల్లంపల్లి, మార్చి 26 (ప్రభాత సమాచారం)**



బెల్లంపల్లి పట్టణంలో అవయవ, నేత్ర మరియు శరీర దానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గురువారం ఉదయం అవగాహన ర్యాలీ నిర్వహించారు. బెల్లంపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేత్ర, శరీర, అవయవ దానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. అవయవ దానం ద్వారా మరొకరికి పునర్జన్మనిచ్చిన వారవుతామని, ఎన్నో ప్రాణాలను కాపాడే గొప్ప సేవ అవయవ దానం అని తెలిపారు. ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి అవయవ దానం పట్ల చైతన్యం కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకర మని పేర్కొన్నారు. బెల్లంపల్లి పట్టణంలో వివిధ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, వ్యాపార సంఘాల సహకారంతో నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమై కాంటా చౌరస్తా వరకు కొనసాగింది. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు, ఏ సీ పీ కిరణ్ కుమార్, జానహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్, సదషయ ఫౌండషన్ సభ్యులు,మున్సిపల్ వైస్ చైర్మన్ రగంశెట్టి సత్యనారాయణ , మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి , కౌన్సిలర్లు, అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి



**లోకేశ్వరం, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

మండలం సాత్గాం గ్రామానికి చెందిన యువకుడు చేపలు పట్టే సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... సాత్గాం గ్రామానికి చెందిన పల్లికొండ సతీష్ (31), తండ్రి పోశెట్టి, వృత్తిరీత్యా చేపలు పట్టే వ్యక్తి. గురు వారం ఇంటి నుండి చేపలు పట్టడానికి వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి బయలుదేరాడు. అనంతరం మల్కాపూర్ శివారులో ఉన్న అడవి చెరువులో చేపలు పట్టేందుకు వల వేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు వల అతని మెడకు, కాళ్లకు చుట్టుకుపోయి నీటిలో మునిగిపోయాడు. ఈ ఘటనలో సతీష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. విషయం తెలిసిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి భార్య పల్లికొండ కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు లోకేశ్వరం ఎస్సై జీ. అశోక్ తెలిపారు. ఈ ఘటనతో సాత్గాం గ్రామంలో విషాదం నెలకొంది.



## హనుమత్ సంకల్ప మహా శోభయాత్ర

**లక్షెట్టిపేట, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని ఎస్‌పీఆర్ గార్డెన్స్‌లో ఈరామనవమి వేడుకల్లో భాగంగా హనుమత్ సంకల్ప శోభాయాత్రను గురు వారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. హనుమాన్ స్వాములు, భక్తులచే ముందుగా పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీ మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మాట్లా డారు. అనంతరం హను మాన్ చాలీసీ పారాయణం నిర్వహించి స్వాములకు అన్నప్రసాద వితరణ కార్య క్రమం చేపట్టారు. శోభాయాత్రలో స్వాములకు ఎఎంసీ వైస్ చైర్మన్ ఎండి, ఆరీఫ్ పండ్లను అందించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి నర్స య్య, వైస్ చైర్మన్ రాజేశ్వరి వెంకటస్వామి గౌడ్, ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివా స్‌తో పాటు కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఉచిత వైద్యం

**ముథోల్, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

కుంటాల మండల కేంద్రానికి చెందిన రమణ నిరుపేద దంపతులకు ఉచిత వైద్యాన్ని నిర్మల్ సప్న హాస్పిటల్ అందించారు. సప్నా హాస్పిటల్ వైద్యులు నాలం స్వప్న, శశికాంత్ కుటుంబ పరిస్థితి కారణంగా రమణ భార్య డెలివరీ ఆపరేషన్ ద్వారా నిర్వహించి తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం నాలుగు రోజులు ఉచితంగా వైద్యాన్ని హాస్పిటల్లో అందించారు. ఉచిత వైద్యాన్ని అందించిన వైద్య దంపతులకు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జన్నారం మండలాన్ని అసెంబ్లీ నియోజకవర్గం చేయాలి

## నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ డిమాండ్




**జన్నారం, మార్చి 26 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది జన్నారం మండలాన్ని అసెంబ్లీ నియోజకవర్గం గా మార్చాలని జన్నారం అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ అన్నారు నాయకులతో కలిసి గురువారం విలేకరుల తో మాట్లాడుతూ టైగర్ జోన్ ఏర్పడకముందు అన్ని రంగాలలో ముందుకు వెళుతున్న సమయంలో కవ్వాల్ టైగర్ జోన్ ఏర్పడి అన్ని విధాలుగా వెనకబడి పోయిందని జన్నారం మండలంలో ఉన్న యువత ఉపాధిలేక పొట్ట చేత పట్టుకొని ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిపోతున్నరన్నారు బారి వాహనాలకు అనుమతులు లేవు ఉన్న వాటికి పరిమితులు ఉన్నాయి వ్యాపారం పోయింది గ్రామాలలో రోడ్లు లేవు ఇండ్లు కట్టుకుందామన్న ఇసుక లేదు వాగులపై కల్వర్ట్ బిర్జీలు లేవు ఉన్నత విద్య సంస్థలు లేవు పరిశ్రమలు లేవు భవిష్యత్ లో జన్నారం మండలం ఇక్కడి నుండి తొలగించిన ఆచ్చ ర్యపోవాల్సిన అవసరం లేదు కాబట్టి మనకు జన్నారం అసెంబ్లీ నియోజకవర్గం కావలసిన అవసరం ఎంతైన ఉందని ఆయన అన్నారు

గతంలో లక్షెట్టిపేట్ నియోజకవర్గంలో ఉండేది ప్రస్తుతం ఖానాపూర్ నియోజకవర్గం లో ఉంది నాలుగు జిల్లాలకు కేంద్రమైన జన్నారం మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలోఉంది కాబట్టి జన్నారం నియోజకవర్గం ఏర్పాటుచేసేవరకు జన్నారం మండలంలో ఉన్న 29 గ్రామ పంచాయతీలలో పాదయాత్రలతో పాటు గ్రామపంచాయతీలో తీర్మానాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు మరియు లక్షెట్టిపేట నుండి జన్నారం వరకు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా దశలవారీగా జన్నారం అసెంబ్లీ నియోజకవర్గం సాదించే వరకు ఉద్యమాలకు సిద్ధం కావాలని గవ్వల శ్రీకాంత్ అన్నారు అదేవిధంగా శుక్రవారం ఉదయం 10:30 గంటలకు జన్నారం మండల కేంద్రంలో గల ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఉంటుందని ఈ సమావేశంలో చర్చించడానికి పార్టీలకతీతంగా స్థానిక ప్రజా ప్రతినిధులు వ్యాపారస్తులు విద్యార్థులు యువకులు మహిళలు కార్మికులు రైతులు కూలీలు రాజకీయ పార్టీల నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొని భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కనికారం అశోక్ సర్పంచుల పోరం మండల ప్రధాన కార్యదర్శి పవర్ దినేష్ కుమార్ వడ్డెర సంఘం మండల అధ్యక్షులు బొంతల లక్ష్మణ్ వివిధ గ్రామాల సర్పంచులు లకవత్ సక్రూ నాయక్ వాసాల నరేష్ ఉద్యమ నాయకులు కొండపల్లి మహేష్ సయ్యద్ రిజ్వాన్ సీపీఎం మండల కార్యదర్శి కొండగుర్ల లింగన్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కామెరా బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు



# 'పెద్ది' రిలీజ్ సస్పెన్స్



ఈ వేసవికి ఏవేవో పెద్ద సినిమాలు వస్తాయని ఊరించారు. కానీ చివరికి చూస్తే 'పెద్ది' మినహాయిస్తే పెద్ద సినిమాలేవీ లేవు. ముందు మార్చి 26కు అనుకున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 30కి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. కానీ ఈ డేటుకైనా సినిమా వస్తుందా అన్న అనుమానాలు గత కొన్ని రోజులుగా వ్యక్తమవుతున్నాయి. రిలీజ్‌కు అటు ఇటుగా ఇంకో నెల రోజులే సమయం ఉండగా.. ఇంకా చిత్రీకరణ పూర్తి కాలేదు. ఈలోపు రామ్ చరణ్ షూటింగ్‌లో గాయపడ్డాడనే వార్త దావానలం వ్యాపించింది. అభిమానుల్లో ఆందోళన రేకెత్తించింది. ఐతే గాయం చిన్నదే అని.. ఒక రోజు గ్యాప్‌లో చరణ్ షూట్‌కు కూడా వచ్చేస్తున్నాడని అంటున్నారు. అభిమానులు హ్యాపీనే. కానీ 'పెద్ది' ఏప్రిల్ 30కి రావడం అనుమానే అనిపించే పరిణామం ఒకటి చోటు చేసుకుంది. 'పెద్ది'ని యుఎస్‌లో రిలీజ్ చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ సంస్థ చేసిన ముందు మార్చి 27న బుకింగ్స్ మొదలవుతున్నట్లు ఘనంగా ప్రకటన చేసింది. కానీ ఒక్క రోజు గ్యాప్‌లోనే మాట మార్చేసింది.ఇంకో 12 రోజులు ఆలస్యంగా ఏప్రిల్ 8న 'పెద్ది' బుకింగ్స్ మొదలుపెడుతున్నట్లు తాజాగా ఇంకో ప్రకటన విడుదల చేశారు. మామూలుగా యుఎస్‌లో పెద్ద సినిమాలకు నెల రోజుల ముందే ప్రి సేల్స్ మొదలవుతాయి. కానీ 'పెద్ది'కి మాత్రం మూడు వారాల ముందు బుకింగ్స్ మొదలుపెట్టబోతున్నారు. మామూలుగా అయితే అనుమానాలు వచ్చేవి కాదు కానీ.. ఒకసారి మార్చి 27 అని డేట్ ఇచ్చి.. ఒక్క రోజు గ్యాప్‌లో 12 రోజులు లేటుగా బుకింగ్స్ మొదలుపెట్టనున్నట్లు ప్రకటించడం అనుమానాలకు తావిస్తోంది. సినిమా మరోసారి వాయిదా పడుతుందా అన్న చర్చ జరుగుతోంది. ఈ సినిమాకు చిత్రీకరణ పూర్తి కావాలి. ఏఆర్ రెహమాన్ బీజీఎం పూర్తి చేయాలి. అన్ని భాషల్లో డబ్బింగ్, మిగతా పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి కావాలి. ప్రమోషన్ చేయాలి. అన్నీ నెల రోజుల్లో పూర్తయి అనుకున్న ప్రకారం సినిమా విడుదలవుతుందేమో చూడాలి మరి.



# 'ఖాకీ 2' సిద్ధం!

కార్తీ కథానాయకుడిగా హెచ్. వినోద్ దర్శకత్వంలో రిలీజ్ అయిన యాక్షన్ థ్రిల్లర్ `ఖాకీ` ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. తమిళనాడులో జరిగిన వాస్తవ సంఘటనలు ఆధారంగా తెరకెక్కిన సినిమా ఆద్యంతం ఒకటే పరుగులు పెట్టిస్తుంది. పోలీస్ పాత్రలో కార్తీ నటన, దర్శకుడిగా వినోద్ పనితనం శెభాష్ అనిపిస్తాయి. ఈ చిత్రానికి సీక్వెల్ ఎప్పుడెప్పుడా? అని `ఖాకీ` అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సీక్వెల్ పై ఇప్పటికే ఇబ్బడి ముబ్బడిగా కథనాలు అంతకంతకు వెడెక్కించాయి. తాజాగా అందుకు సమయం ఆసన్నమైంది.ప్రస్తుతం వినోద్ దళపతి విజయ్ హీరోగా `జన నాయగన్` తెరకెక్కించిన సంగతి తెలిసిందే. షూటింగ్ సహా అన్ని పనులు పూర్తి చేసుకున్నా? సినిమా కోర్టు వివాదాల నేపథ్యంలో రిలీజ్ కు నోచుకోలేదు. దీంతో రిలీజ్ ఎప్పుడు ఉంటుందో కూడా క్లారిటీ లేదు. ఈ సినిమాకు సంబంధించి వినోద్ చేయాల్సిందల్లా ఏం లేదు. తన పని తాను పూర్తిచేసి ప్రొడక్ట్ నిర్మాతలకు అప్పజెప్పాడు. దీంతో అతడి పని పూర్తయింది. రిలీజ్ కేవలం ప్రచారం పనులు మాత్రమే వినోద్ నిర్వహించాల్సి ఉంటుంది. రిలీజ్ ఎలాగూ లేదు కాబట్టి! తాత్కాలికంగా ఆ విషయాలన్నీ పక్కనబెట్టి `ఖాకీ2` పనుల్లో నిమగ్నమయ్యే ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది.వినోద్ తన సినిమాల కోసం చాలా లోతైన రీసెర్చ్ చేస్తారు. `ఖాకీ` మొదటి భాగం కోసం `ఆపరేషన్ బావరియా`పై ఎలాగైతే అధ్యయనం చేశారో? తాజాగా `ఖాకీ 2` కోసం కూడా ఒక వాస్తవిక నేర పరిశోధన కథను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. మొదటి భాగాన్ని మించి రెండవ భాగాన్ని తీర్చి దిద్దాలని లోతైన ఎనాలసిస్ తో స్క్రిప్ట్ పనులు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. హీరో కార్తీ ఇప్పటికే ఈ సీక్వెల్ చేయడానికి సుముఖతను వ్యక్తం చేశారు. గతంలోనే ఆయన మాట్లాడుతూ `వినోద్ దగ్గర `ఖాకీ 2` కోసం ఒక అద్భుతమైన ఐడియా ఉందన్నారు. సరైన సమయం వచ్చినప్పుడు ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని హింట్ ఇచ్చారు.మొదటి భాగం నిర్మించిన డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ సీక్వెల్‌ను కూడా భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది. సాంకేతికంగా ఈ సినిమా మొదటి భాగం కంటే ఉన్నత ప్రమాణాలతో ఉంటుందని, ఇంటర్నేషనల్ లెవెల్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఇందులో ఉండబోతున్నాయని వార్తలు వస్తున్నాయి. సంగీత దర్శకుడిగా యధావిధిగా జిబ్రాన్ కొనసా గుతాడని సమాచారం. ప్రస్తుతం కార్తీ వేర్వేరు ప్రాజెక్ట్ లతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. వాటి నుంచి కార్తీ రిలీవ్ అవ్వడానికి ఎలా లేదన్నా నాలుగైదు నెలలు సమయం పడుతుంది.

# అనిల్ రావిపూడి కొత్త మల్టీస్టారర్



టాలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి మళ్లీ డబుల్ కపుల్స్ కాన్సెప్ట్ తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. గతంలో వెంకటేష్, వరుణ్ తేజ్‌లతో తెరకెక్కించిన ఎఫ్ 2, ఎఫ్ 3 సినిమాలు భారీ విజయాలు సాధించాయి. ఆ చిత్రాల్లో హీరోయిన్లు తమన్నా, మెహరీన్ ల గ్లామర్, కామెడీ టైమింగ్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా వారి మేనరిజమ్స్, ఎనర్జీ సినిమా హైలైట్ గా నిలిచాయి. ఇప్పుడు అదే తరహాలో మరోసారి ఇద్దరు హీరోలతో సినిమాను ప్లాన్ చేస్తున్నారు అనిల్ రావిపూడి. ఈసారి వెంకటేష్‌తో పాటు కల్యాణ్ రామ్ నటించనున్నట్లు కొన్ని రోజుల క్రితమే ప్రకటించారు. అయితే ఆ ప్రాజెక్ట్ పై ఇప్పటికే ఇండస్ట్రీలో మంచి హైప్ ఏర్పడింది. అయితే ఈసారి హీరోయిన్ ఎంపికలో దర్శకుడికి సవాల్ ఎదురవ్వనున్నట్లు తెలుస్తోంది.ఎందుకంటే వెంకీ-కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్ లో కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా ఖరారైనట్టు సమాచారం. ఇద్దరూ టాలెంటెడ్ హీరోయిన్లు అయినప్పటికీ, ఎఫ్ 2- ఎఫ్ 3 సినిమాల్లో తమన్నా మెహరీన్ సెట్ చేసిన స్టాండర్డ్ ను మ్యాచ్ చేయడం పెద్ద సవాల్ గా మారింది. అందుకే లేటెస్ట్ సినిమా విషయంలో అనిల్ రావిపూడిపై మరింత బాధ్యత పడింది. ఎఫ్ 2, ఎఫ్ 3 చిత్రాల్లో తమన్నా, మెహరీన్ పాత్రలు కేవలం గ్లామర్ కే పరిమితం కాకుండా కథలో కీలకంగా మారాయి. వారి కామెడీ, ఎమోషన్ మిక్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. దీంతో కొత్త సినిమాలో కీర్తి సురేష్, కృతి శెట్టి పాత్రలు కూడా అంతే స్ట్రాంగ్ గా ఉండాలని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే కీర్తి సురేష్ ఇప్పటికే నేషనల్ అవార్డు గెలుచుకున్న హీరోయిన్. ఆమెకు ఎమోషనల్ సీన్స్ లో మంచి పట్టు ఉంది.మరోవైపు కృతి శెట్టి యూత్ లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. గ్లామర్ తో పాటు స్క్రీన్ ప్రెజెన్స్ లోనూ మంచి మార్కులు తెచ్చుకుంది. ఆ ఇద్దరిని సరైన విధంగా వినియోగిస్తే సినిమా మరింత ఆకట్టుకునే అవకాశముంది. ఇక దర్శకుడు అనిల్ రావిపూడి కామెడీ హ్యాండ్లింగ్ లో స్పెషలిస్ట్‌గా పేరుంది. ఆయన సినిమాల్లో క్యారెక్టర్లు స్పష్టంగా గుర్తుండేలా డిజైన్ చేస్తారు. అందుకే ఈసారి కూడా హీరోయిన్ల పాత్రలు వినూత్నంగా తీర్చిదిద్దుతారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ప్రేక్షకుల్లో ప్రధానంగా ఉన్న సందేహం ఏమిటంటే.. కీర్తి-కృతి తమన్నా, మెహరీన్‌లను మించగలరా? లేదా అనేదే. ఏదేమైనా ఆ సినిమా అనిల్ రావిపూడికి మరో పరీక్షగా మారనుంది. కథ, కామెడీతో పాటు హీరోయిన్ క్యారెక్టర్ల ప్రాధాన్యతను ఎలా బ్యాలెన్స్ చేస్తారన్నది కీలకంగా మారింది. కీర్తి, కృతిని ప్రేక్షకులకు కొత్తగా చూపించగలిగితే ప్రాజెక్ట్ సక్సెస్ దిశగా వెళ్లే అవకాశముంది. లేదంటే తమన్నా, మెహరీన్లతో పోలికలు తప్పవు.

# శ్రుతి పాన్ ఇండియా ఎంట్రీ!

శ్రుతి హాసన్- మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ మధ్య ఉన్న స్నేహం గురించి చాలా తక్కువ మందికి తెలుసు. వీరిద్దరూ చిన్నప్పుడు చెన్నైలోని ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో శ్రుతి హాసన్ తన స్కూల్ రోజులను గుర్తు చేసుకుంటూ దుల్కర్ తనను సోంబీ అని పిలుస్తూ ఎలా ఆటపట్టించేవాడో గుర్తు చేసుకుంది. శ్రుతి హాసన్ కు చిన్నప్పటి నుండి సంగీతంపై అమితమైన ఆసక్తి. దీంతో స్కూల్ రోజుల్లో ఒకసారి స్టేజ్ మీద ఆమె `సాంబీ` ఒక పాపులర్ సాంగ్‌ను పాడారు. ఆ పాట పాడే క్రమంలో ఆమె పలికించిన హావభావాలు, ఆ గొంతులో ఉన్న తీవ్రత చూసి స్కూల్ ఫ్రెండ్స్ అందరూ ఆశ్చర్యపోయారు.అప్పటి నుండి దుల్కర్ సల్మాన్ ఆమెను ఆటపట్టించడానికి `సోంబీ` అనే నిక్ నేమ్ పెట్టేశాడట. `నేను ఆ పాటను ఎంతో ఇష్టపడి పాడాను. కానీ దుల్కర్ మాత్రం నన్ను చూసి నువ్వు నిజంగానే సోంబీలా ఉన్నావు అంటూ ఏడిపించేవాడు. స్కూల్ కారిడార్లలో నన్ను చూసినప్పుడల్లా `సోంబీ.. సోంబీ` అని పిలిచేవాడు. అలా ఆ ఒక్క పాటతో నేను మా స్కూల్ బ్యాచ్ మొత్తానికి సోంబీగా బుక్ అయిపోయాను` అని శ్రుతి నవ్వుతూ చెప్పుకొచ్చారు. ఒక స్టార్ కిడ్ అయి ఉండి కూడా తన పాత జ్ఞాపకాలను ఇంత ఓపెన్‌గా పంచుకోవడం అభిమానులను ఆకట్టుకుంటోంది.దుల్కర్ సల్మాన్ కూడా పలు సందర్భాల్లో శ్రుతి హాసన్ గురించి ప్రస్తావిస్తూ` ఆమె చిన్నప్పటి నుండి చాలా టాలెంటెడ్ అని ఏదైనా పనిని చాలా పట్టుదలగా చేసేదని కొనియాడారు. కేవలం ఆటపట్టించడమే కాకుండా వారిద్దరూ కలిసి స్కూల్ ప్రాజెక్టులలో కూడా పాలుపంచుకునేవారట. ఇప్పుడు ఇద్దరూ పాన్ ఇండియా స్టార్స్‌గా ఎదిగి, వేర్వేరు భాషల్లో రాణిస్తుండటం విశేషం. అయితే దుల్కర్ సల్మాన్ హీరోగా పవన్ సాదినేని దర్శకత్వంలో `ఆకాశంలో ఒకతార` అనే చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. సాత్విక వీరవల్లి అనే తెలుగు అమ్మాయి హీరోయిన్ గా నటిస్తోంది.ఇదే చిత్రంలో శ్రుతి హాసన్ ఓ కీలక పాత్రలో నటించడం విశేషం. ఇంత వరకూ శ్రుతిహాసన్-దల్కర్ సల్మాన్ ఏ సినిమాలోనూ కలిసి నటించలేదు. ఆ రకంగా `ఆకాశంలో ఒకతార` ఇద్దరికీ తొలి సినిమా అవుతుంది.

# ప్రతి గింజను కొనుగోలు చేయాలి



జైనథ్, మార్చి 26 (ప్రభాత సమాచారం)

రైతులు పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న డిమాండ్ చేశారు. గురువారం జైనథ్ మార్కెట్ యార్డ్‌లో

### మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన మాజీ మంత్రి రామన్న
### ఎకరానికి 10-13 క్వింటాళ్ల కొనుగోలు చేయాలని డిమాండ్

కొనసాగుతున్న శనగల కొనుగోళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకోన్నారు. రైతుల సమస్యలపై తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. జోగు రామన్న మాట్లాడుతూ... ఎకరానికి 7 క్వింటాళ్ల కాకుండా గత ప్రభుత్వం కొనుగోలు చేసిన మాదిరిగా ఎకరానికి 10 నుండి 13 క్వింటాళ్ల కొనుగోలు చేయాలన్నారు. రైతుల పక్షాన వ్యవసాయ మంత్రిని కలుస్తామని అన్నారు. అలాగే కలెక్టర్‌కు మరోసారి ఓటీపీ విధానంపై గుర్తు చేసి వినతి పత్రం అందజేస్తామన్నారు. కౌలు రైతులకు పండించిన పంటను సైతం పూర్తిగా కొనేలా బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి వారికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు లింగ రెడ్డి, గణేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, దేవన్న, వెంకన్న, సాయి తేజ, కిషన్ పాల్గొన్నారు.



## ఇందిరా గాంధీపై ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికాదు

**బీజేపీ ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి**
**పైడి రాకేష్‌రెడ్డిపై మండిపడ్డ మున్సిపల్ చైర్ పర్సన్ అనూష**

ఆదిలాబాద్, మార్చి 26 (ప్రభాత సమాచారం)

దేశం కోసం ప్రాణాలను అర్పించిన ఇందిరాగాంధీ గురించి అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అవమాన కారంగా మాట్లాడడం చాలా బాధకరని మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. గురువారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మహిళ నాయకురాళ్లతో కలిసి మాట్లాడారు. ఇందిరా గాంధీ గురించి అనాడు బీజేపీ జాతీయ నేత వాజ్‌పేయ్ ఆమెను అమ్మవారి స్వరూపంగా భావిస్తూ దుర్గామాతతో పోల్చారని గుర్తు చేశారు. అదే పార్టీకి చెందిన ఎమ్మెల్యే మాత్రం ఇందిరమ్మను అవమానిస్తు మాట్లాడడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే క్షమాపన చెప్పాలనిడిమాండ్ చేశారు.

## 30 వరకు నీటి సరఫరా నిలిపివేత

నిర్మల్, మార్చి 26 (ప్రభాత సమాచారం)



నిర్మల్ మున్సిపాలిటీ లోని 42 వార్డులో పట్టణ భగీరథ ద్వారా నేటి సరఫరా మూడు రోజులు నిలిపివేస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. నీటి సరఫరా నిర్వహించి మాడేగా ఫిల్టర్ బెడ్‌లో మరమ్మత్తుల కారణంగా సరఫరాను తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు 28 నుంచి 30వ తేదీ వరకు సరఫరా నిలిచిపోతుందని ప్రజలు సహకరించాలన్నారు.

## చలో హైదరాబాద్‌కు అనుమతివ్వాలి

నిర్మల్, మార్చి 26 (ప్రభాత సమాచారం)

ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నట్టు జిల్లా గౌరవ అధ్యక్షులు సుజాత తెలిపారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించి కనీస వేతనాలు పెంచాలని అసెంబ్లీ కి వెళ్లనున్నట్టు తెలిపారు. చలో అసెంబ్లీకి వెళ్తున్న ఆశా కార్యకర్తలకు వీధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ వినతి పత్రం జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్ కు అందజేసినట్టు ఆమె పేర్కొన్నారు



## శ్రీరామనామి భక్తితో జరుపుకోవాలి

ముథోల్, మార్చి 26 (ప్రభాత సమాచారం)

నిర్మల్ జిల్లాలో నేడు జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్పీ జానకి తెలిపారు. ఉత్సవాల నిర్వహణపై జిల్లా పోలీసులతో సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, సున్నితమైన ప్రాంతాల్లో ప్రత్యేక పహారా ఏర్పాటు చేసి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని తెలిపారు.

## కొత్త వంతెనలు నిర్మించాలని రాస్తారోకో

ఉట్నూర్, మార్చి 26 (ప్రభాత సమాచారం)

ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతంలోని రహదారులు, శిథిలావస్థకు చేరిన పాత కల్వర్టులను వెంటనే తొలగించి కొత్త వంతెన నిర్మించాలని బంజారా హక్కుల సంరక్షణ కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బీఆర్ఎస్ నాయకుడు భరత్ చౌహాన్ డిమాండ్ చేశారు. గురువారం ఉట్నూర్ మండలం షాంపుర్ గ్రామం వద్ద పాత వంతెనపై బీఆర్ఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారికి ఇరువైపుల వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. విషయం ఐటిడిఏ పిఓ యువరాజ్ మార్మట్‌కు తెలియగానే భరత్ చౌహాన్‌తో ఫోన్‌లో మాట్లాదారు. విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు ఆర్ అండ్ బి అధికారులతో, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఈ



సమస్య పరిష్కారానికి మార్గం చూపుతామని హామీ ఇచ్చారు. దీంతో రాస్తారోకో విరమించారు. నిరసనలో ప్రజా సంఘాల నాయకులు సయ్యద్ రషీద్, కాటం రమేష్, ముకుంద రావు, సుభాష్ ఆడే, మరప బాలాజీ, సీడం విజయ్, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

### నిర్మల్ బార్ అసోసియేషన్
## అధ్యక్షుడిగా శుభకరణ్

నిర్మల్, మార్చి 26 (ప్రభాత సమాచారం)

పట్టణంలో గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికలలో నిర్మల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది శుభకరన్ విజయం సాధించారు. ఈ సందర్భంగా శుభకరన్‌కు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.



# అంతా.. రామమయం



- సీతారాముల కల్యాణం చూసి తరించిన వారి జన్మ సార్ధకం
- ధర్మ బద్ధ జీవనానికి నిలువెత్తు నిర్వచనం శ్రీరాముడు
- జగదభిరాముడి కల్యాణానికి ఆలయాలు ముస్తాబు
- మామిడి తోరణాలు, కొబ్బరి ఆకులతో చలువ పందిళ్ళు

ఆదిలాబాద్, మార్చి 26 (ప్రభాత సమాచారం)

శ్రీరామన వమి హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగ విష్ణు ఏడవతారమైన శ్రీరాముడు చైత్ర శుద్ధ నవమి నాడు పునర్వశి నక్షత్రం కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు అభి జిత్ ముహూర్తములు జన్మించాడు. 14 ఏళ్ల అరణ్యవాసం తర్వాత అయోధ్య చేరుకున్న శ్రీరాముడికి పట్టాభిషేకం కూడా చైత్ర శుద్ధ నవమినాడే జరిగిందని ప్రజలు నమ్ముతారు. సీతారాముల కళ్యాణం కూడా ఈ రోజునే నిర్వహిస్తారు రామరాజ్యంలో ప్రజెంత సిరిసంపదలతో సుఖసంతోషాలతో ఉన్నారనేది హిందువుల నమ్మకం సాధారణంగా ఈ పండుగ మార్చి లేదా ఏప్రిల్ నెలలో వస్తుంది. శ్రీరాముడు జన్మిం చింది మధ్యాహ్నం కాబట్టి ఆ సమయంలోనే ప్రత్యేక పూజ లు నిర్వహిస్తారు. శ్రీరాముని అవతారంలో రాముడు సూర్య వంశంలో జన్మించడం ఆయన జాతకంలో సూర్యుడు మిషన్‌లో ఉచ్చక్షేత్రంలో ఉండడం ఇవన్నీ ధర్మస్థాపన కోసం రామావతారం ప్రాధాన్యతను తెలుపుతున్నాయి.



## కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించిన డీసీపీ

చెన్నూర్, మార్చి 26 (ప్రభాత సమాచారం)

'అరైవ్ – అలైవ్' కార్యక్రమంలో భాగంగా చెన్నూర్ సీఐ బన్సీలాల్ ఆధ్వర్యంలో బస్టాండు ఆవరణలో వాహన డ్రైవర్లకు ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని గురువారం మంచిర్యాల డీసీపీభాస్కర్ సందర్శించారు. అనంతరం గాంధీ చౌక్‌లో చలి వేంద్రాన్ని డీసీపీ, ఏసీపీ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూర్ పట్టణ ఎస్ఐలు శ్యాంపటేల్, సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మారం ఎంపీ యుపిఎస్ పాఠశాల నుండి గురుకుల సీట్లు సాధించిన ఎనిమిది మంది విద్యార్థులు

జన్నారం, మార్చి 26 (ప్రభాత సమాచారం)

జన్నారం మండలంలోని ధర్మారం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు సందీప్ అవంతిక తన్మైశ్రీ హర్షిని అరుష్ అహల్య శ్రీజన్ కుమార్ కీర్తన 8 మంది విద్యార్థులు గురుకులంలో సీట్లు సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు పాఠశాల ప్రాంగణంలో గురువారం విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు




## వాటర్ ప్లాంట్లపై అధికారుల దాడులు

నిర్మల్, మార్చి 26 (ప్రభాత సమాచారం)

నిబంధనలకు వ్యతిరేకంగా కనీస ప్రమాణాలు పాటించని వాటర్ ప్లాంట్లపై గురువారం మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించారు. పట్టణంలోని ఆదర్శనగర్, ప్రియదర్శనగర్, రామ్‌నగర్, గాజులపేట్, ఈద్గం చౌరస్తా ప్రాంతాల్లో దాడులు చేసి నిబంధనలు అతిక్రమించిన దుకాణాలకు జరిమాన విధించారు. నాణ్యమైన నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులు ఉన్నారు.

